JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి । శుక్రవారం 23-01-2026
Medchal - Malkajgiri । Friday 23-01-2026
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 237
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 237 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com


## రేవంత్ ఫోన్లు ట్యాప్ చేయడం లేదని అధికారులు చెప్పగలరా?



- తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు తనకు నోటీసులు జారీ చేయడంపై మాట్లాడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే సిరిసిల్లలో మీడియాతో మాట్లాడిన కేటీఆర్... సిట్ నోటీసులపై స్పందించారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సిట్ అనేది రేవంత్ రెడ్డి సిట్ అంటే సిట్... స్టాండ్ అంటే స్టాండ్ అని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు టీవీ సీరియల్ మాదిరిగా సాగుతుందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి పరిపాలన రాదని... అసమర్థుడని... ఇచ్చిన హామీలు నిలబెట్టుకునే తెలివి లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చిందని... హామీల అమలు నుంచి తప్పించుకునేందుకు అటెన్షన్ డైవర్షన్ డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం స్కాం అని, గొర్రెల స్కాం అని, ఫార్ములాఈ స్కాం అని, ఫోన్ ట్యాపింగ్ అని క్రైమ్ కథా చిత్రాలు నడపటం తప్ప.. రెండేళ్లలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించింది, ప్రజలకు ఇచ్చింది ఏముందని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి బావమరిది బొగ్గు కుంభకోణాన్ని బయటపెట్టినందుకే

...మిగతాది 2 లో

## రిపబ్లిక్ వేళ ఉగ్రదాడికి కుట్ర



**జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 22 :**

రిపబ్లిక్ డే నాడు లేదా జనవరి 26కు ముందే టెర్రరిస్ట్ దాడికి కుట్ర జరుగుతోందని నిఘావర్గాలు హెచ్చరించడంతో భద్రతా దళాలు బుధవారం ఢిల్లీలో హైఅలర్ట్ ప్రకటించాయి. దాడి కోడ్ 2626 గా వ్యవహరిస్తున్నారు. టెర్రరిస్ట్ లు అయోధ్య లోని బాల రామాలయం, జమ్మూలోని రఘునాథ్ ఆలయాలతో పాటు ఇతర ముఖ్య దేవాలయాలను, నగరాలను టార్గెట్ చేసుకునే అవకాశం ఉందని భద్రతాదళాలకు సమాచారం అందడంతో అంతటా అప్రమత్తం అయ్యారు. కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు సమాచార వర్గాలు తెలిపాయి. పాకిస్తాన్ సైనిక గూఢచారి సంస్థ ఐఎస్ఐ. జైష్ఎమొహమ్మద్ ద్వారా, పంజాబ్ కు చెందిన గ్యాంగ్ స్టర్ల సహాయంతో ఈ దాడిని ప్లాన్ చేస్తున్నట్లు వర్గాలు తెలిపాయి. నవంబర్ 9న ఎర్రకోట వెలుపల జరిగిన కార్ బాంబు దాడిలో 15 మంది మరణించారు.

ఈ దాడికి తామే కుట్ర పన్నినట్లు జేష్ ఏ మొహమ్మద్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఒకపక్క కర్యవ్య పథ్ లో ప్రతిష్టాత్మక రిపబ్లిక్ డే పరేడ్ , సంగీత నృత్య ప్రదర్శలు జరుగనున్న నేపథ్యంలో భద్రతా సంస్థలు ముందుగానే, ఢిల్లీ, దేశ రాజధాని ప్రాంతం అంతటా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. బస్, రైల్వే స్టేషన్లు వంటి ప్రదేశాలలో మోస్ట్ వాండెట్ వ్యక్తుల పోస్టర్లను ఏర్పాటు చేసి, ప్రజలను అప్రమత్తం చేశారు. పోలీసులు ఏర్పాటు చేసిన పోస్టర్లలో ఢిల్లీలోని చౌహాన్ బంగర్ కు చెందిన మొహమ్మద్ రెహాన్ కూడా ఉన్నాడు. 2016లో ఉత్తరప్రదేశ్ లోని సంభాల్ లో అల్ ఖైదా మాడ్యూల్ ను ఛేదించి నప్పుడు అతడు తప్పించుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఇతరులలో మొహమ్మద్ ఉమర్, అబు సుఫియాన్, మొహమ్మద్ షాహిద్ ఫైసల్, సయ్యద్ అర్షియా,షార్జిల్ అఖ్తర్ ఉన్నారు. వీరికోసం ఢిల్లీ అడుగడుగునా గాలింపు జరుగుతోంది. ప్రతి సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవ వేడుకలకు ముందు ఎప్పటి లాగానే, ప్రొటోకాల్ మాదిరిగా భద్రతా సంస్థలు అప్రమత్తంగా ఉన్నాయి.

## మానవతా సేవలను మరింత విస్తృతం చేయాలి

- రాజ్ భవన్ లో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి మొదటి సమావేశంలో గవర్నర్



**జయభేరి, హైదరాబాద్, జనవరి 22 :**

రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి మొదటి సమావేశం లోక్ భవన్ (రాజ్ భవన్ )లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు విష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు. లోక్ భవన్లో నిర్వహించిన రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి మొదటి సమావేశంలో రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం అని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అందించే మానవతా

...మిగతాది 2 లో



# ముగిసిన దావోస్ పర్యటన

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం దావోస్ పర్యటన విజయవంతంగా ముగిసింది. అయితే దావోస్ పర్యటన ముగించుకున్న సీఎం రేవంత్ రెడ్డి అమెరికా బయలుదేరి వెళ్లారు. వివరాలు... దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో తెలంగాణ రైజింగ్ 2047 నిర్దేశిత లక్ష్యాలు, దార్శనికతను ప్రపంచానికి చాటడంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం సఫలీకృతమైందని సీఎంవో ఒక ప్రకటనలో తెలిపింది.

- అమెరికాకు బయలుదేరిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో రాష్ట్ర ప్రభుత్వం 5.75 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించింది
- హార్వర్డ్ యూనివర్శిటీ అందజేస్తున్న 'లీడర్‌షిప్ ఫర్ ది ట్వంటీ ఫస్ట్ సెంచరీ: కేయాస్, కాన్‌ఫ్లిక్ట్, అండ్ కరేజ్' అనే ప్రత్యేక కోర్సులో చేరిన సీఎం రేవంత్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్ :**

''హైదరాబాద్‌లో గత నెలలో జరిగిన తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో రాష్ట్ర ప్రభుత్వం 5.75 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించింది. ఆ నేపథ్యంలో 2026 ప్రపంచ ఆర్థిక వేదికలో పెట్టుబడులకు మించి రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలు, సమగ్రాభివృద్ధిపై తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలు, బృహత్ ప్రణాళికలను ప్రపంచానికి చాటి చెప్పాలన్న ప్రభుత్వ సంకల్పం నెరవేరింది. మూడు రోజుల పాటు సాగిన ఈ పర్యటనలో ప్రతినిధి బృందం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ, తయారీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించింది. అలాగే ప్రభుత్వం ఏఐ, సస్టైనబిలిటీ, స్కిల్లింగ్ కార్యక్రమాలకు సంబంధించిన పలు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది'' అని సీఎంవో ప్రకటనలో పేర్కొంది. సీఎం రేవంత్ రెడ్డి వరల్డ్ ఎకనమిక్ ఫోరం నిర్వహించిన రెండు కీలక సెషన్లలో పాల్గొన్నారని తెలిపింది. దావోస్ 2026 సదస్సు అనంతరం ఫాలో అప్‌గా జూలై ఆగస్టు నెలల్లో హైదరాబాద్‌లో సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి సదస్సులో చేసిన ప్రతిపాదనకు సానుకూల స్పందన లభించిందని పేర్కొంది. ఈ మూడు రోజుల్లో ప్రపంచ స్థాయి ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక దిగ్గజాలతో 12 ముఖాముఖి సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారని తెలిపింది.

**అమెరికాకు ఎందకు?**

దావోస్ పర్యటన ముగించుకుని సీఎం రేవంత్ రెడ్డి జూరిచ్ బయల్దేరారు. అక్కడి నుంచి అమెరికా పర్యటనకు బయలుదేరి వెళ్లారు. తెలంగాణ ప్రతినిధి బృందంలో భాగంగా ఉన్న మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు. హార్వర్డ్ యూనివర్శిటీ అందజేస్తున్న 'లీడర్‌షిప్ ఫర్ ది ట్వంటీ ఫస్ట్ సెంచరీ: కేయాస్, కాన్‌ఫ్లిక్ట్, అండ్ కరేజ్' అనే ప్రత్యేక కోర్సులో చేరిన సీఎం రేవంత్ రెడ్డి అందులో భాగంగా క్లాసులకు హాజరుకానున్న సంగతి తెలిసిందే.

...మిగతాది 2 లో

## క్వాంటమ్ కంప్యూటర్ తయారీ ఎగుమతులే మా లక్ష్యం




- ప్రపంచవ్యాప్తంగా మూడింట ఒకవంతు మాత్రమే అందుబాటులో క్వాంటమ్ నిపుణులు
- జులై నాటికి దక్షిణాసియాలో శక్తివంతమైన క్వాంటమ్ కంప్యూటర్ ఏపీలో ఆవిష్కరిస్తాం
- డబ్ల్యూఈఎఫ్ క్వాంటమ్ కంప్యూటింగ్ సదస్సులో మంత్రి నారా లోకేష్

**జయభేరి, దావోస్ (స్విట్జర్లాండ్):**

క్వాంటమ్ కంప్యూటింగ్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగమని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. నైపుణ్యాలు, కొలాబరేషన్ ద్వారా క్వాంటం ఆవిష్కరణలను వేగవంతం చేయడం (Skills & Collaboration: Accelerating Quantum Innovation) అనే అంశంపై వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ప్రసంగించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... 2024లో $1.3 బిలియన్లు (INR 10,790 కోట్లు)గా ఉన్న క్వాంటం కంప్యూటింగ్ మార్కెట్... 2025లో $3.77 బిలియన్లకు చేరుకుంది. ఇది దాదాపు మూడు రెట్లు అధికం. ప్రపంచ క్వాంటం కంప్యూటింగ్ మార్కెట్... 41.8% సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు (CAGR)తో

...మిగతాది 2 లో



## జాతరకు వెళ్లే భక్తులకు శుభవార్త

- జనవరి 23 నుంచి భక్తుల కోసం జాయి రైడ్

**జయభేరి, వరంగల్, జనవరి 22 :**

మేడారంలో సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులకు శుభవార్త. జనవరి 23 నుంచి భక్తులకోసం హెలికాప్టర్ సేవలు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ మేరకు టూరిజం శాఖకు చెందిన జాయ్ సేవలు ప్రారంభించనున్నారు మంత్రి సీతక్క. తడ్వాయి మండలం ఎలుబాక నుంచి మేడారం ఏరియల్ వ్యూ చూసేందుకు హెలికాప్టర్ నడపనున్నట్టు తెలంగాణ టూరిజం శాఖ తెలిపింది. ములుగులో ఈ సేవలు ప్రారంభించనున్నారు మంత్రి సీతక్క.

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ముగిసిన దావోస్ పర్యటన

ఈ క్రమంలోనే ఆయన అమెరికా వెళ్లారు. కోర్సులో భాగంగా మసాచుసెట్స్‌లోని హార్వర్డ్ కెన్నడీ స్కూల్ క్యాంపస్‌లో జనవరి 25 నుంచి 30 వరకు స్పెషల్ క్లాసులు జరుగనున్నాయి. వాస్తవ ప్రపంచంలోని సమస్యలను కేస్ స్టడీస్‌గా తీసుకుని, వాటికి పరిష్కారాలు కనుగొనడంపై ఈ కోర్సులో ప్రధానంగా దృష్టి సారిస్తారు. యూనివర్శిటీ నుంచి సర్టిఫికెట్ అందుకున్న తర్వాత సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ తిరిగి రానున్నారు.

## అధికారులు చెప్పగలరా?

హరీష్ రావుకు సిట్ నోటీసులు ఇచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడినవారిపై సిట్ వేయాలని అన్నారు. బొగ్గు కుంభకోణంపై సీబీఐకి రాష్ట్ర ప్రభుత్వం ఫిర్యాదు చేయాలని కిషన్ రెడ్డి అంటున్నారని... ఎక్కడైనా దొంగతనం చేసిన వ్యక్తులే ఫిర్యాదు చేస్తారా? అని ప్రశ్నించారు. తాము ఆధారాలు సమర్పిస్తామని చెబుతున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. రాష్ట్రంలో ఇన్ని కుంభకోణాలు జరుగుతున్నా రేవంత్ రెడ్డిని కేంద్రం ఎందుకు కాపాడుతుంది? అని ప్రశ్నించారు. హరీష్‌రావును ఫోన్ ట్యాపింగ్‌లో సాక్షిగా పిలిచారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసు అధికారులను ఎందుకు విచారణకు పిలవడం లేదని ప్రశ్నించారు. ఇప్పుడు డీజీపీగా ఉన్న శివధర్ రెడ్డి... బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇంటెలిజెన్స్ ఐజీగా ఉన్నారని, ఎవరి ఫోన్లు ట్యాప్ చేశారనేది ఆయనకు తెలుస్తుందని అన్నారు. గతంలో డీజీపీగా పనిచేసిన మహేందర్ రెడ్డికి, మాజీ డీజీపీ జితేందర్ రెడ్డిలకు ఫోన్ ట్యాపింగ్ గురించి వారికి తెలుస్తుందని చెప్పుకొచ్చారు. ఫోన్ ట్యాపింగ్ కేసుతో రాజకీయ నాయకులకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. బొగ్గు కుంభకోణం బయటపెట్టినందుకే తమకు సిట్ నోటీసులు అని అన్నారు. ఈరోజు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ (ప్రతిపక్ష నాయకులు) ఫోన్లు ట్యాప్ చేయడం లేదా? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుల ఫోన్లు రేవంత్ రెడ్డి ట్యాప్ చేయడం లేదని ఒక్క అధికారి అయినా కెమెరా ముందుకు వచ్చి చెప్పగలరా? అని అడిగారు. ఫోన్ ట్యాపింగ్ ప్రభుత్వాలు చేయవని.. పోలీసు వ్యవస్థ చేస్తుందని కేటీఆర్ అన్నారు. “రాజకీయ నాయకులతో సంబంధం లేకుండా... శాంతి భద్రతల పరిరక్షణ, సామాజిక స్థిరత్వం, ప్రభుత్వాల స్థిరత్వం కోసం వేగులు సమాచారం సేకరిస్తూనే ఉంటారు. ముఖ్యమంత్రులకు, మంత్రులకు ఆ సమాచారం ఎలా వస్తుందనేది తెలియదు. ప్రభుత్వాధినేతకు ఏదైనా సమాచారం కావాలంటే పోలీసులను అడిగితే... వాళ్లు తెచ్చి ఇస్తారు. వాళ్లు ఎట్లా తెస్తారో చెప్పొద్దు... ప్రభుత్వాధినేత అడగొద్దు... ఓవరాల్‌గా ఇది చట్టం. ముఖ్యమంత్రి విదేశీ పర్యటన నేపథ్యంలో 10 రోజులు టైమ్ పాస్ చేసేందుకు సిట్ పేరుతో నోటీసులు జారీ చేసి విచారణకు పిలుస్తున్నారు. ఈ కేసులో ఏం లేదని విచారణ జరుపుతున్న పోలీసులకు కూడా తెలుసు” అని కేటీఆర్ అన్నారు. తాను సిట్ విచారణకు హాజరవుతానని తెలిపారు. తన ఫోన్ ట్యాప్ అవుతుందా? లేదా? అని తానే సిట్ అధికారులను అడుగుతానని చెప్పారు. ప్రభుత్వంలో రోటిన్‌గా గూఢచారి వ్యవస్థ చేసే పనిని గతంలో ప్రపంచంలో ఎన్నడూ జరగలేదని ప్రొజెక్టు చేస్తున్నారని అన్నారు. తాము ఏ తప్పూ చేయలేదని, ఏ విచారణకైనా సిద్ధమని కేటీఆర్ పేర్కొన్నారు.

## మానవతా సేవలను మరింత విస్తృతం చేయాలి

సేవలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో రెడ్ క్రాస్ కార్యకలాపాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. ఆరోగ్యం, విపత్తు నిర్వహణ, రక్తదానం, పోషణ వంటి రంగాల్లో రెడ్ క్రాస్ పాత్రను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలపై ఈ సందర్భంగా సమగ్రంగా చర్చ జరిగింది. ముఖ్యంగా రాష్ట్ర ఏజీఎంను త్వరలో ఏర్పాటు రెడ్ క్రాస్ సొసైటీ యాక్టివిటీస్ విస్తరణ, రక్తదాన శిబిరాల నిర్వహణ ద్వారా దేశవ్యాప్తంగా ప్రథమ స్థానంలో నిలిచేలా కార్యాచరణ శాశ్వత సభ్యత్వ నమోదు పెంపుపై ప్రత్యేక దృష్టి వంటి అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశం జరిగింది. జూనియర్, యూత్ రెడ్ క్రాస్ను మరింత బలోపేతం చేసి యువతను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీని బలోపేతం చేయడానికి తన వంతు పూర్తి కృషి చేస్తానని గవర్నర్ గారు స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సులు నిర్వహించాలి ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు తెలంగాణ రెడ్ ఐఏఎస్, విమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ డైరెక్టర్ శృతి ఓజా ఐఏఎస్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ సెక్రటరీ ఆయెషా మస్రత్ ఖణం ఐఏఎస్, ఎడ్యుకేషనల్ స్పెషల్ సెక్రటరీ : జి. వెంకటేశ్వర్లు, ఐఏఎస్ వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మరియు రాష్ట్ర పాలక మండలి సభ్యులు సాయి చౌదరి పాల్గొని, వికారాబాద్ జిల్లాలో జరుగుతున్న రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలు, శాశ్వత సభ్యుల జాబితా, నివేదికను గవర్నర్ కి వివరించారు.ఈ సమావేశంలో పలు జిల్లాల రెడ్ క్రాస్ చైర్మన్లు, రాష్ట్ర పాలక మండలి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎగుమతులే మా లక్ష్యం

2030 నాటికి $20 బిలియన్లకు చేరుకుంటుంది. 2035 నాటికి క్వాంటం టెక్నాలజీలు $97 బిలియన్ల ఆదాయాన్ని సృష్టించగలవని మెకిన్సే అంచనా వేసింది. ప్రభుత్వాలు, వ్యాపారసంస్థలు, విద్యాసంస్థలు క్వాంటం టెక్నాలజీల ట్రాన్సఫర్మేషన్ సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి క్వాంటం ఎకానమీ నెట్‌వర్క్ ఒక ముఖ్యమైన వేదికను అందిస్తుంది. భారతదేశంలో క్వాంటం హబ్ గా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన నేను... దక్షిణాసియాలో అత్యంత శక్తివంతమైన క్వాంటం కంప్యూటర్‌కు త్వరలో ఆతిథ్యం ఇవ్వనున్న దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. ఈరోజు మన చర్చలు క్వాంటం భవిష్యత్తు నిర్మాణాన్ని రూపొందిస్తాయని నేను విశ్వసిస్తున్నాను. MIT క్వాంటం ఇండెక్స్ 2025 ప్రకారం 2018 నుంచి క్వాంటం నైపుణ్య అవసరాలు దాదాపు మూడు రెట్లు పెరిగాయి. 2020 నుంచి క్వాంటం ఉద్యోగాలు 180% పెరిగాయి. ప్రస్తుత ప్రపంచ క్వాంటమ్ మార్కెట్ కు అవసరమైన అభ్యర్థుల్లో మూడోవంతు (30వేలమంది) మాత్రమే అర్హత కలిగిన నిపుణులు ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా 176 విశ్వవిద్యాలయాలు క్వాంటం ప్రోగ్రామ్‌లలో విద్యను అందిస్తుండగా, 29 మాత్రమే గ్రాడ్యుయేట్ డిగ్రీలను అందిస్తున్నాయి. ఈ అంతరం పీహెచ్‌డీలకు సంబంధించినది కాదు, హైబ్రిడ్ ప్రాక్టీషనర్లది. క్వాంటం భవిష్యత్తును టెక్నాలజీ మాత్రమే నిర్ణయించదు. మనం నైపుణ్యాలు, పరిశోధన పర్యావరణ వ్యవస్థలు, వాణిజ్యీకరణ మార్గాలను ఎంత సమర్థవంతంగా నిర్మిస్తామన్న దానిపై ఆధారపడి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో జూలై 2026 నాటికి, దక్షిణాసియాలో మొట్టమొదటి, అత్యంత శక్తివంతమైన క్వాంటం కంప్యూటర్ 133క్విట్ హెరాన్ ప్రాసెసర్‌తో కూడిన ఐబీఎం క్వాంటం సిస్టమ్ 2ను ఐబీఎం, టీసీఎస్ భాగస్వామ్యంతో ఆవిష్కరిస్తుంది. ఇది భారతదేశంలోని మొట్టమొదటి డెడికేటెడ్ క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ కేంద్రకం. ఇది 50 ఎకరాల్లో ఆవిష్కరణ జిల్లాను సమగ్రపరుస్తుంది. గ్లోబల్ క్వాంటం ల్యాబ్‌లతో పరిశ్రమఎంబెడెడ్ పరిశోధన కేంద్రాలు, ప్రముఖ కంపెనీలతో ఉమ్మడి పీహెచ్ డీ, పోస్ట్‌డాక్టోరల్ ప్రోగ్రామ్‌లు, 50వేలకు పైగా అభ్యాసకుల కోసం క్వాంటంరెడీ స్కిల్లింగ్ పైప్‌లైన్‌లు ఇందులో అంతర్భాగంగా ఉంటాయి. జనవరి 2026 నాటికి 100 క్వాంటం అల్గోరిథంలు పరీక్షించడం, 15 ఆగస్టు 2026 నాటికి 100 క్వాంటం వినియోగ కేసులు మా లక్ష్యం. భారతదేశం నేషనల్ క్వాంటం మిషన్ ద్వారా క్వాంటం కంప్యూటింగ్, కమ్యూనికేషన్, సెన్సింగ్, మెటీరియల్‌లను రూ.6వేల కోట్లతో అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉంది. ఐబీఎంలో చేరిన క్వాంటం కంప్యూటింగ్ అభ్యాసకుల సంఖ్యలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా రెండవ స్థానంలో ఉంది.

# ఇక పెద్దన్న పాత్ర ముగింపేనా..



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతో విసిగిపోయిన ఐరోపా సమాఖ్య దేశాలు, అమెరికా నాయకత్వంలోని ప్రపంచ వ్యవస్థకు ముగింపు పలికి ఐక్యంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నాయి. బలవంతుల చట్టానికి లొంగిపోకూడదని, బెదిరింపులకు బదులు గౌరవాన్ని కోరుకుంటున్నామని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ అన్నారు.

ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా యూరప్ స్వాతంత్ర్యంపై ఏకాభిప్రాయం పెరిగిందని ఐరోపా కమిషన్ ప్రెసిడెంట్ తెలిపారు. గ్రీన్‌లాండ్ విషయంలో ట్రంప్ వైఖరి నాటో కూటమికి చేటుగా మారుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.గ్రీన్‌లాండ్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరిపై విసిగిపోయిన మిత్రదేశాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. అమెరికా నాయకత్వంలో నడిచే వ్యవస్థకు ముగింపు పలికినట్టు ప్రకటించాయి. యూరోపియన్ నాయకులు ఈ విషయంలో ఐక్యంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నారు. రెండోసారి ట్రంప్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రపంచ రాజకీయ, ఆర్థిక వ్యవస్థలను తలకిందులు చేశారని, ఇకపై ప్రపంచం ఆయనకు భయపడి నడుచుకునే రోజులు పోయాయని వారు భావిస్తున్నారు.ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ మాట్లాడుతూ.. ‘బలవంతుల చట్టానికి’ ఐరోపా సమాఖ్య లొంగిపోకూడదని అన్నారు.

అమెరికాకు వ్యతిరేకంగా ఈయూ తన ‘యాంటీకోఎర్షన్ ఇన్‌స్ట్రుమెంట్’ (వ్యాపారపరమైన ఒత్తిళ్లను ఎదుర్కొనే సాధనం)ను ఉపయోగించాల్సి వస్తుందనేది పిచ్చి ఆలోచన అని ఆయన అభిప్రాయపడ్డారు. ‘మేము ఎక్కువ వృద్ధిని, ప్రపంచంలో ఎక్కువ స్థిరత్వాన్ని కోరుకుంటున్నాం.. అంతేకాదు, బెదిరింపులకు బదులుగా గౌరవాన్ని కోరుకుంటాం. మేము క్రూరత్వానికి బదులుగా చట్టబద్ధతను కోరుకుంటాం’ అని ట్రంప్ స్విట్జర్లాండ్‌కు చేరుకోవడానికి ముందు దావోస్‌లో జరుగుతోన్న ప్రపంచ ఆర్థిక ఫోరమ్ వార్షిక సమావేశంలో మెక్రాన్ అన్నారు. గాజా శాంతి బోర్డులో చేరడానికి ఫ్రాన్స్ నిరాకరించడంతో వారిపై 200 శాతం టారీఫ్‌లు విధిస్తానని ట్రంప్ హెచ్చరించారుఐరోపా కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్, ట్రంప్ పేరును నేరుగా ప్రస్తావించకుండా, ప్రపంచంలో వస్తున్న భారీ మార్పులకు ప్రతిస్పందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

ఈ మార్పుల వేగం, పరిమాణం యూరప్‌లో స్వాతంత్ర్యంపై ఏకాభిప్రాయాన్ని పెంచిందని ఆమె అన్నారు. ‘నూతన స్వతంత్ర యూరప్‌ను నిర్మించుకోవడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఇది సమయం’ అని ఆమె తన ప్రసంగంలో తెలిపారు. బెల్జియం ప్రధాన మంత్రి బార్ట్ డి వెవర్ మాట్లాడుతూ.. 27 సభ్య దేశాల ఐరోపా సమాఖ్య ఒక కూడలిలో ఉందని అన్నారు. ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా మద్దతు, ట్రంప్‌ను శాంతింపజేయడానికి ప్రయత్నించిన తర్వాత ఎదుర్కొన అతి దారుణమైన పరిస్థితి నుంచి ఎలా బయటపడాలో నిర్ణయించుకోవాలని అన్నారు. ‘సంతోషకరమైన సేవకుడిగా ఉండటం ఒక విషయం. దుర్భరమైన బానిసగా ఉండటం మరొకటి’ అని ట్రంప్ సుంకాల బెదిరింపుల గురించి డి వెవర్ వ్యాఖ్యానించారు. ‘మీరు ఇప్పుడు వెనక్కి తగ్గితే, మీరు మీ గౌరవాన్ని కోల్పోతారు... కాబట్టి మనం ఏకం కావాలి, మీరు లక్ష్మణ రేఖలను దాటుతున్నారని ట్రంప్‌కి చెప్పాలి..

మనం కలిసి నిలబడతామా లేదా విడిపోతామా’ అని ఆయన ఒక ప్యానెల్ చర్చలో అన్నారు.అమెరికా నేతృత్వంలోని ప్రపంచ పాలనా వ్యవస్థ ‘ఒక విచ్ఛిన్నాన్ని’ ఎదుర్కొంటుందని కెనడా ప్రధాని మార్క్ కార్నీ మరింత సూటిగా వ్యాఖ్యానించారు. ‘నేను స్పష్టంగా చెబుతున్నాను: మనం పరివర్తనలో కాదు, విచ్ఛిన్నంలో ఉన్నాం... అంతర్జాతీయ నియమాలఆధారిత క్రమం కథ పాక్షికంగా అబద్ధమని మాకు తెలుసు. బలవంతులు సౌకర్యవంతంగా ఉన్నప్పుడు తమను తాము మినహాయించుకుంటారు. వాణిజ్య నియమాలు అమలులో అసమానంగా వ్యవహరిస్తారు... అంతర్జాతీయ చట్టం నిందితుడి లేదా బాధితుడి గుర్తింపును బట్టి వేర్వేరు కఠినత్వంతో వర్తింపజేస్తారు’ అని ఆయన అన్నారు.

కెనడా ప్రధానిగా కార్నీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ట్రంప్ వ్యవహారశైలిపై పదేపదే హెచ్చరించారు. ట్రంప్ తన దావోస్ పర్యటనలో గ్రీన్‌లాండ్‌పై చర్చించడానికి నాటో సెక్రటరీజనరల్ మార్క్ రూట్టే, ఇతర పార్టీలతో సమావేశం కావాలని యోచిస్తున్నట్లు తెలిపారు. కానీ, మంది సంబంధిత పార్టీలు ఈ సమావేశానికి హాజరుకాకపోవచ్చు. ట్రంప్‌ను కలవడం ఇష్టం లేక డెన్మార్క్ ప్రధాని దావోస్‌కు హాజరు కాలేదు. మెక్రాన్ కూడా అమెరికా అధినేతను కలవకుండానే స్విట్జర్లాండ్ నుంచి బయలుదేరారు. జర్మనీ, యూకే నేతలు కూడా కలిసే అవకాశం లేదు.గ్రీన్‌లాండ్ స్వాధీనం కోసం.. తాను సైన్యాన్ని ఉపయోగించి బలవంతం చేయబోనని.. ట్రంప్ తేల్చి చెప్పారు. కానీ గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేసేందుకు తక్షణమే చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గ్రీన్‌లాండ్ విక్రయానికి నిరాకరిస్తున్న డెన్మార్క్, ఐరోపా దేశాలపై ఆర్థిక ఆంక్షల హెచ్చరికలు జారీ చేశారు. గ్రీన్‌లాండ్ ఉత్తర అమెరికాలో భాగమని.. ప్రపంచ రక్షణ కోసం అది అమెరికాకు అవసరమని వాదించారు. ఈ పరిణామం అమెరికాఐరోపా దేశాల మధ్య దౌత్య యుద్ధానికి దారితీసింది.

## జాతరకు వెళ్లే భక్తులకు శుభవార్త

ఒక్కొక్కరికి 5 వేల రూపాయలతో ఏడు నిముషాల పాటు ఏరియల్ వ్యూ చూసే అవకాశం కల్పిస్తున్నారు. మేడారం జాతరలో ఏరియల్ వ్యూ హెలికాప్టర్ జాయ్ రైడ్ సేవలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ సేవలు తెలంగాణ పర్యాటక శాఖ సహకారంతో ప్రైవేట్ ఏవియేషన్ కంపెనీలు, ద్వారా నిర్వహిస్తున్నారు. జాతర సమయంలో భక్తుల రద్దీ, మేడారం ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని చూసే అదృష్టం ఈ విహంగ వీక్షణం కల్పిస్తుంది.

**ఏరియల్ వ్యూ జాయ్ రైడ్ వివరాలు**

ఇది కేవలం మేడారం జాతర ప్రదేశంపైనే హెలికాప్టర్లో చిన్న సర్క్యూట్ రైడ్

ఈ రైడ్ సమయం 7 నుంచి 10 నిముషాలు ఉంటుంది

జాతర సందడి, భక్తుల సమూహాలు, అటవీ ప్రాంతం, దేవతల గద్దెలు ఆకాశం నుంచి చూసే అద్భుత అవకాశం

ఒక్కో హెలికాప్టర్లో 5 నుంచి 6 మంది ప్రయాణికులు ఉండొచ్చు

అవసరమైన సెఫ్టీ ప్రమాణాలు, శిక్షణ తీసుకున్న పైలట్లు ఉంటాయి

ఛార్జీల వివరాలు చెప్పుకుంటే.. గడిచిన సంవత్సరాల్లో ఒక్కొక్కరికి 3,700 నుంచి 4,800 వరకూ ఉంది. ఈ ఏడాది ఆ ధరలు కొంత పెరిగాయ్ 4,800 నుంచి 5 వేల రూపాయలు ఒక్కొక్కరికి వసూలు చేస్తున్నారు.

ఇక షటిల్ సర్వీస్ రైడ్ హనమకొండ నుంచి మేడారం రౌండ్ ట్రిక్ కోసం 35,999 ఉంది...ఇది రౌండ్ ట్రిప్ + వీఐపీ దర్శనం కలిగి ఉంటుంది. కానీ జాయ్ రైడ్ దీనికి పూర్తిగా భిన్నం ఇది కేవలం మేడారంలోనే ఆఫర్ చేసే షార్ట్ రైడ్. అందుకే దీని సమయం 7 నుంచి 10 నిముషాలు

ఆన్ లైన్లో www.helitaxii.com లేదా www.thumbyaviation.com వెబ్‌సైట్‌లో ఈ సేవలు బుక్ చేసుకోవచ్చు. లిమిటెడ్ స్లాట్స్ ఉంటాయి కాబట్టి ముందుగా బుక్ చేసుకోవడమే మంచిది. ఈ హెలికాప్టర్ జాయ్ రైడ్.. అడ్వెంచర్స్ ఇష్టపడేవారికి, ఫొటోగ్రఫీ ఔత్సాహికులకు అద్భుత అనుభవం. రద్దీలో చిక్కుకోకుండా జాతర సౌందర్యాన్ని వీక్షించే అవకాశం ఉంటుంది. ఈ ఏడాది మేడారం సమ్మక్క సారలమ్మ జాతర జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు జరగనుంది. రెండేళ్లకోసారి జరిగే జాతర సమయంలో మేడారం జన సంద్రాన్ని తలపిస్తుంది. కేవలం తెలంగాణ నుంచి మాత్రమే కాదు. చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు వచ్చి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటారు.

# పేదల భూములు చట్టవిరుద్ధంగా లాక్కుంటున్న రేవంత్ సర్కార్

- ఈశా ఫౌండేషన్ ఫ్యూచర్ సిటీలో పెట్టొచ్చు కదా?
- కేసిఆర్ ధనవంతులను చేయాలని చూస్తే, రేవంత్ అడ్డాకూలీలుగా మారుస్తున్నారు
- బలవంతంగా లాక్కుంటే,లగచర్ల స్ఫూర్తితో పోరాడుతం

జయభేరి, హైదరాబాద్ :



ల్యాండ్ పూలింగ్ పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చట్ట విరుద్ధంగా పేదల భూములను లాక్కుంటుందని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. భూములు ఎందుకోసం తీసుకుంటున్నారు, ఏం కంపెనీలు పెడతారు, ఎలాంటి అభివృద్ధి చేస్తారో చెప్పకుండా పేదలను మోసం చేసి అన్యాయంగా విలువైన భూములను ఆక్రమించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి ప్రజా ప్రయోజనాలు లేనపుడు ప్రభుత్వం పేదల భూములు సేకరించడం చట్టవిరుద్ధమన్నారు. షాబాద్ మండలంలోని రేగడిదొస్వాడ, మక్తగూడెం, తాళ్లపల్లి, తిమ్మారెడండిగూడెం గ్రామాలకు చెందిన ఎస్సీల అసైన్డ్ భూములు బలవంతంగా లాక్కోవడాన్ని వ్యతిరేకిస్తూ జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈశా ఫౌండేషన్ కోసం భూములు ఇవ్వడానికి పేదల భూములే దొరికాయా? అందుకోసం ఫ్యూచర్ సిటీలో 100 ఎకరాలు కేటాయించవచ్చు కదా అని నిలదీశారు. ధనవంతులు విశ్రాంతి తీసుకోవడానికి నిర్మించే ఆశ్రమాల కోసం పేద ఎస్సీల భూములు కావాలా అంటూ నిలదీశారు. రేవంత్ రెడ్డి మేమూ భూస్వాములమేనని చెప్పుకున్నారు, మరి వాళ్ల భూములను ఈశా ఫౌండేషన్ వారికి ఇవ్వొచ్చు కదా అని ప్రశ్నించారు. ఈశా ఫౌండేషన్ వల్ల ఇక్కడి పేదలకు జరిగే లాభం ఏంటని అడిగారు. పేదలకు ఉద్యోగాలిస్తారా,చదువు చెప్తారా? హాస్పిటల్ నిర్మిస్తారా అంటూ ధ్వజమెత్తారు.దానివల్ల పేదలకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. చేవెళ్ల సాక్షిగా మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో, పేదల అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చాక, లగచర్లలో అల్లుడి ఫార్మా కంపెనీ కోసం గిరిజనుల భూమిని లక్కోవాలని చూశారని, ఇపుడు సద్గురు బాబా కోసం రేవంత్ బాబా ఎస్సీల భూములు లాక్కోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. కేసిఆర్ పేదలను పుట్టినప్పటి నుండి కేసిఆర్ కిట్ ఇచ్చి,గురుకులాలు పెట్టి డాక్టర్లను తయారు చేసి, పేదలకు మూడు ఎకరాల భూమి ఇచ్చి,దళిత బంధుతో వ్యాపారస్తులుగా తయారు చేయాలని చూశారన్నారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం పేదల భూములు లాక్కొని నిరాశ్రయులను చేసి,అడ్డా కూలీలుగా మార్చాలని చూస్తున్నారని విమర్శించారు. కంపెనీలు పెట్టుకోవడానికి హైదరాబాద్ చుట్టుపక్కల వేల ఎకరాల భూమి అందుబాటులో ఉన్నా,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీల భూమిని లాక్కొని వారి పొట్టకొట్టాలని చూస్తున్నారన్నారు. కంపెనీల కోసం కేటాయించిన భూములను హిల్ట్ పాలసీ కింద తక్కువ ధరకు అమ్ముకోవాలని చూస్తున్నారన్నారు. ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి,అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ లో పెట్టే ప్రతి సంతకం, పేదలకు వ్యతిరేకంగానే చేస్తున్నారన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఒడిషాలో బొగ్గు కాంట్రాక్టు కోసం మహిళా ఐఏఎస్ అధికారిని గురించి చెడుగా ప్రచారం చేశారన్నారు. దీనిని ప్రశ్నించినందుకు, గోదావరి, కృష్ణా జలాల్లో తెలంగాణ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని మాట్లాడినందుకు మాజీ మంత్రి హరీష్‌రావుకు నోటీసులు ఇచ్చి, 9 గంటల పాటు విచారణ పేరుతో వేధించారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఎస్సీ ఎస్టీల అసైన్డ్ భూములకు పట్టా బుక్ జారీచేసి,పేదలకు భూములపై సర్వ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. వెంటనే షాబాద్ మండలంలోని రేగడిదోస్వాడలో భూమి సేకరణకు ప్రయత్నం చేస్తే, లగచర్ల స్ఫూర్తిగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం, భూమి మార్కెట్ విలువకు 3 రెట్లు నష్టపరిహారం చెల్లించాలన్నారు. అంతేకాకుండా భూమికి బదులు భూమే కావాలని డిమాండ్ చేశారు. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి పేదలకు న్యాయం జరిగేదాక పోరాడుతామన్నారు. రేగడిదోస్వాడ, మక్తగూడెం, వెంకన్నగూడెం, తాళ్లపల్లి, తిమ్మారెడ్డి గూడెం గ్రామాల భూములు ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. అవసరమైతే రైతులను చంపి భూములుగా లాక్కోండన్నారు. 70 ఏళ్ల నుండి భూమిని సాగు చేస్తున్న రైతులను అకస్మాత్తుగా వెళ్లమంటే ఎలా వెళ్తారన్నా షాబాద్ మాజీ జడ్పిటిసి అవినాష్ రెడ్డి నాయకత్వంలో జరిగిన సమావేశంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్,దేశమల్ల ఆంజనేయులు,విజయ్ ఆర్య,మాజీ సర్పంచ్ లు,ఎంపిటిసి లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక మీడియా

- వాస్తవ సమాచారంతో సమాజంలో నడిచే ఒక శక్తివంతమైన సాధనం మీడియా
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- జయభేరి ప్రింట్ మీడియా జర్నలిస్ట్ బన్నె శ్రీకృష్ణ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**జయభేరి, షాద్ నగర్, జనవరి 22 :**

సమాజంలో ప్రశ్నించే గొంతుక మీడియా అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.జయభేరి ప్రింట్ మీడియా యువ జర్నలిస్టు బన్నె శ్రీకృష్ణ 2026 నూతన క్యాలెండర్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ..సమాజంలో మీడియా చాలా కీలకం అన్నిరంగాలలోనీ సమాచారాన్ని వెంటనే అందిస్తూ అవగాహన కల్పిస్తుంది అని అన్నారు.వినోదాన్ని పంచుతుంది, ప్రభుత్వాలను జవాబుదారీగా ఉంచుతుంది, సామాజిక మార్పును ప్రేరేపిస్తుంది అభిప్రాయాలను రూపొందిస్తుంది ప్రజల మధ్య కనెక్టివిటీని పెంచుతుంది అని అన్నారు. ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా పనిచేస్తుందని అన్నారు.దేశంలో, ప్రపంచంలో నలుమూలలలో జరిగే వార్తలు, సంఘటనల గురించి ప్రజలకు తెలియజేస్తుంది.ముఖ్యమైన సామాజిక, రాజకీయ, ఆరోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన పెంచుతుంది.ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తులను జవాబుదారీగా ఉంచుతుంది.సామాజిక మార్పు కోసం ఒక ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది సామాజిక కార్యకలాపాలకు మద్దతు ఇస్తుంది. సంక్షిప్తంగా, మీడియా అనేది సమాజాన్ని తీర్చిదిద్దే, సమాచారంతో నడిపించే ఒక శక్తివంతమైన సాధనం, ఇది సామాజిక పురోగతికి, ప్రజాస్వామ్యానికి చాలా అవసరం. మీడియా స్తంభంగా మిగిలిన మూడు శాసన, కార్యనిర్వాహక , న్యాయవ్యవస్థలు.మీడియా సమాజ సంక్షేమంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాసుమళ్ళగూడ గ్రామ సర్పంచ్ నత్తి శివరాములు,నాగులపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందిమల రాములు గౌడ్, బోడంపాటి శేఖర్, వార్డు సభ్యులు (సీనియర్ నాయకులు)గోడల బౌరయ్య, వానరాసి స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రెడ్డి వారి గుండాలమ్మ తల్లి తీర్థ మహోత్సవం

**జయభేరి, పరవాడ:**



మండల కేంద్రమైన పరవాడ గ్రామంలో వెలిసిన రెడ్డి వారి పేరంటాలు శ్రీ గుండాలమ్మ తల్లి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు దంపతులు, మాజీ జడ్పిటిసి పైలా జగన్నాధ రావు, పరవాడ సర్పంచ్ ఎస్ఎ నాయుడు, పరవాడ మాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు అమ్మవారిని దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి అన్న ప్రసాదాలు స్వీకరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే ఈ గుండాలమ్మ తల్లి తీర్థ మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానిస్తూ, అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అమ్మవారి చల్లని చూపు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, సుభిక్షంగా ఆనందంగా ఉండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నాము అని తెలిపారు. తీర్థ మహోత్సవం సందర్భంగా సాయంత్రం ఆలయం వద్ద పలు సంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా చిడతలు, తప్పెడు గుళ్ళు, తాడిపెద్ద గరిడి వంటి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అదే విధంగా కనులు మిరుమిట్లు గొలిపే బానిసంచా కాల్పులతో అంగరంగ వైభవంగా తీర్థ మహోత్సవం జరిపించారు.ఈ యొక్క కార్యక్రమంలో తెదేపా నాయకులు పైల రామచంద్రరావు, జనసేన నాయుకులు రెడ్డి శ్రీనివాసరావు,డి ఎం ఎల్ నాయుడు,బొద్దపు చిన్నారావు, పైల పోతు నాయుడు, వర్రీ హరి, బోద్ధపు అయ్యబాబు,చుక్క గోపి,రెడ్డి ఏర్ని నాయుడు (పాలు), రెడ్డి వెంకి నాయుడు,రెడ్డి వెంకటరావు,రెడ్డి గోపి, రెడ్డి ఏర్ని నాయుడు,రెడ్డి చిన్న, రెడ్డి నాగేష్, రెడ్డి రామారావు,రెడ్డి రాధ కృష్ణ,రెడ్డి రమేష్,రెడ్డి కొండ బాబు, రెడ్డి వారి కుటుంబ సభ్యులు,భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పశుఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**జయభేరి, పరవాడ:**



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పశు ఆరోగ్య శిబిరాలలో భాగంగా గురువారం పరవాడ మండలం భరణికం,పి బోనంగి గ్రామంలో లంకెలపాలెం పశువైద్యులు డా.అనూష మట్టేఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ పశు ఆరోగ్య శిబిరాన్ని పరవాడ పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ రామకృష్ణ కీర్తి ప్రారంభించి అధ్యక్షత వహించారు. రైతులు, పశుపోషకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్వహిస్తున్న ఈ పశు ఆరోగ్య శిబిరాలలో పశువులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు పశువులు సకాలంలో ఎదకు రాని పశువులకు వైద్యం అందిస్తారని డా.రామకృష్ణ కీర్తి తెలిపారు.అకాల మరణంతో జరిగే ఆర్థిక నష్టాన్ని నివారించేందుకు అత్యధిక సబ్సిడీతో పశు బీమా పథకాన్ని అమలు చేసేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది అని డా.రామకృష్ణ కీర్తి పశు పోషకులకు ఈ పథకం గురించి సంపూర్ణంగా వివరించారు.ఈనెల 19వ తేదీ నుంచి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి తద్వారా పశువులకు ఉచిత వైద్యసేవలు అందించ నున్నారు. పశువులకు అనగా లేగదూడలకు,గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు ఇస్తారని, అలాగే ఇతర అనారోగ్య సమస్యలకు ఈ శిబిరాలలో వైద్యం అందిస్తారని పాడిరైతులను ఉద్దేశిస్తూ చెప్పారు. లేగదూడలు, గొర్రెలు, మేకలు, కోళ్లలో పరాన్నజీవుల నియంత్రణకు నట్టల నివారణ మందులు, అంటువ్యాధుల నుండి రక్షణకు వ్యాధి నిరోధక టీకాలు,సకాలంలో ఎదకు రాని పశువులకు మరియు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు,గర్భ ధారణ, పాల ఉత్పత్తి, పోషణ, పశువుల సంరక్షణ, పోషకాహారంపై* అవగాహన కల్పించారు. ఈ పశు ఆరోగ్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగపరుచుకోవాలని డా.రామకృష్ణ కీర్తి తెలిపారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో 20 పశువులకు వైద్యం అందించారు 15 పాడి పశువులకు చూడి నిర్ధారణ తనిఖీలు, గర్భకోశ వ్యాధులకు వైద్యం, 50 లేగదూడలకు గొర్రెలు,మేకలు, పశువులకు నట్టల నివారణ మందులు అందించి తాగించారు సుమారు 145 పాడి పశువులకు వైద్య సేవలు పశువులు సకాలంలో ఎదకు రావడానికి మందులు, ఖనిజ మిశ్రమం ప్యాకెట్లు పాడి రైతులకు అందజేసారు.ఈ శిబిరంలో లంకెలపాలెం పశువైద్యులు డా. అనూష వైద్య పరీక్షలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పి బోనంగి మాజీ సర్పంచ్ బొండా తాతారావు, జనసేన నాయకులు పెద్దిశెట్టి రామారావు, నీటి సంఘం అధ్యక్షులు బొండా గోవిందు, నీటి సంఘం ఉపాధ్యక్షులు పెద్దిశెట్టి సత్యారావు గ్రామ పెద్దలు, దాట్ల గణేష్ రాజు, బూత్ కన్వీనర్ నేతల సోమేష్, పాడి రైతులు, లంకెలపాలెం సిబ్బంది కల్యాణి, సిబ్బంది డా. ఖైరున్నీసా, నందిని, దివ్య కిరణ్, పశు సంవర్ధక శాఖ సహాయకులు లక్ష్మణ్, భాస్కర్, శ్రీనివాస్, ట్రైనీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికలు వస్తున్నాయని డైవర్షన్ పాలిటిక్స్

- మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి నోటీసులు ఇవ్వడం సరికాదు
- కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు కేసులు బనాయించి వారికి నోటీసులు ఇచ్చి కక్ష రాజకీయాలు చేస్తున్నారని.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శునక ఆనందం పొందడానికి మాజీ మంత్రులకు నోటీసులు
- కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రులు కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు వెంట్రుక కూడా పీకలేరు
- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**జయభేరి, దేవరకొండ :**

కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికలు వస్తున్నాయని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఇస్తున్నారని తెలిపారు. గురువారం దేవరకొండ పట్టణంలో పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ......మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి నోటీసులు ఇవ్వడం సరికాదు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు కేసులు బనాయించి వారికి నోటీసులు ఇచ్చి కక్ష రాజకీయాలు చేస్తున్నారని ఆయన తెలిపారు.కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రులు కేటీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు వెంట్రుక కూడా పీకలేరు అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శునక ఆనందం పొందడానికి మాజీ మంత్రులకు నోటీసులు అని,ఈ నోటీసులలో పస లేదు అని వీటితోని ఏమీ కాదు అని వీటి ద్వారా మాజీ మంత్రి కేటీఆర్ ని ఏమి చేయలేరు అని తెలియజేసినారు.

# మద్యం మత్తులో గొడవ..

## గొడ్డలితో దాడి గౌడవెల్లిలో వ్యక్తి హత్య

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి సర్కిల్ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో బుధవారం రాత్రి గోమారం లక్ష్మారెడ్డి (42) అనే పెయింటర్ హత్యకు గురయ్యాడు. తలపై తీవ్ర గాయాలతో మృతదేహాన్ని గుర్తించారు. ప్రాథమిక దర్యాప్తులో, లక్ష్మారెడ్డి తన ఇంట్లో అద్దెకుంటున్న గొర్రెల కాపరి మలిగ లింగంతో కలిసి మద్యం సేవించినట్లు, ఆ తర్వాత గొడవ జరిగి హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.



# షాద్ నగర్ మున్సిపాలిటీనీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- రూ. 3 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**జయభేరి, షాద్ నగర్, జనవరి 22 :**

షాద్ నగర్ మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం పట్టణంలో టియుఎఫ్ఐడిసి మున్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా దాదాపు మూడు కోట్ల రూపాయల పనులకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపనలు చేశారు. భగీరథ కాలనీ లో సీసీ రోడ్డు, మల్లికార్జున కాలనీ నుండి హాజిపల్లి రోడ్డు వరకు సీసీ రోడ్డు 300 మీటర్లు,జిహెచ్ఆర్ కాలనీలో ఒక సీసీ రోడ్డు , తిరుమల కాలనీ లో 2 సీసీ రోడ్డులు, వెంకటేశ్వర కాలనీ లో పార్క్ అభివృద్ధి కోసం ఒక బోర్ డ్రిల్లింగ్ చెయ్యడం కోసం శంకుస్థాపన చేశారు.27వ వార్డులో ఉర్దూ మీడియం స్కూల్ ఎదురుగా ఒక సీసీ రోడ్డు, 22 వ వార్డులో బాలరాజు గౌడ్ ఇంటి పక్కన ఒక డ్రైనేజ్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు.టియుఎఫ్ఐడిసి మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి దాదాపు 3 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపనలు చేశారు. రాష్ట్రంలోనే షాద్ నగర్ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తన శాశ్వతులకు కృషి చేస్తారని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి గుడివాడకు జన్మదిన శుభాకాంక్షలు



**జయభేరి, పరవాడ:**

వైస్సార్సీపీ మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాధ్ జన్మదినము సందర్భంగా బుధవారం మిందిలో వారి స్వగృహం లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి , మాడుగుల మరియు పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలికులు పైల శ్రీనివాసరావు, రాష్ట్ర వైస్సార్సీపీ కార్యదర్శి గండి రవి కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, వై.సి.పి నాయుకులు బొద్దపు చిన్నారావు, బండారు శ్రీనివాసరావు, యడ్ల నాయుడు, సిరిపురపు వాసు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాలు

- కన్నుల పండుగగా జరిగిన స్వామి వారి కళ్యాణం



**జయభేరి, శామీర్ పేట్ :**

మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవరం గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఇక ఈ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించి కళ్యాణమహోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఎమ్మెల్యే మల్లారెడ్డి నీ పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామంలో జాతర మహోత్సవాలు నిర్వహించుకోవడం సంతోషకరమని, మల్లన్న స్వామి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని వేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు జ్యోతి బలరాం గౌడ్,హరి మోహన్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు భూమేష్ గౌడ్, వంగ వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, యూసఫ్ స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా యమునా శ్యామల



**జయభేరి, అలియాబాద్ :**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా అలియాబాద్ మున్సిపల్ నుండి 9వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా నియమిస్తున్నట్లు యమునా శ్యామలకు మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి హామీ ఇచ్చారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని యమునా శ్యామల ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లాల్ గడి మలక్ పేట్ మాజీ సర్పంచ్ చేదు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బాబు చారి తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు విరాళం

జయభేరి, దేవరకొండ :

విక్టోరియా రాణి రిటైర్డ్ టీచర్ దంపతులు సమావేశంలో పాలుగోని పెన్షనర్స్ సంఘం బాద్యులు చేయుచున్న సేవలను చూసి, భవన నిర్మాణమును సందర్శించి ఆనందం పొంది మొదటి అంతస్తూ నిర్మాణ నిధికి రూ. 15,000 ప్రకటించి రూ. 5,000 కార్యదర్శి అంకం చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్యలకు అందజేసినారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్ మాట్లాడుతూ దాతల ఆర్థిక సహకారమునకు కృతజ్ఞతలు తెలియజేసినారు. రేపటి నుండి సేవాసదనం నందు గణతంత్ర దినోత్సవం సందర్బంగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నాము అందరు పాలుగోనగలరని కోరినారు. ఈ కార్యక్రమంలో మునిని వీరయ్య, కాశమళ్ళ చెన్నయ్య,జంపాల యాదగిరి, నక్క వెంకటనారాయణ,గుమ్మడవల్లి కోటయ్య, అస్సం పండరయ్య, మౌలానా, తాడూరి సత్యనారాయణ,అప్పం వీరయ్య, లక్ష్మనాచారి, అప్పం వీరయ్య తదితరులు పాలుగోని దాత దంపతులకు కృతజ్ఞతలు తెలియజేసినారు.

## క్రీడా మహోత్సవం 2026

- సీనియర్ సివిల్ జడ్జ్, మండల న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్ కే అనిత



జయభేరి, దేవరకొండ :

విద్యార్థుల శారీరక దృఢత్వానికి, మానసిక ఎదుగుదలకే కాకుండా క్రీడలు ఎంతో ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని కలిగిస్తాయని సీనియర్ సివిల్ జడ్జ్, మండల న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్ కే అనిత తెలిపారు. గురువారం పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో అన్యువల్ స్పోర్ట్స్ మీట్లో భాగంగా క్రీడా మహోత్సవం కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో రాణించి అంతర్జాతీయ స్థాయి వరకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమామహేశ్వర్, జోనల్ ఇన్చార్జ్ నాగేశ్వరరావు, డైరెక్టర్ రాజ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ మొహమ్మద్ అన్వర్ హుస్సేన్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నూతన ముఫ్తి గా సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి ఎంపిక



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ నియోజకవర్గ ముస్లిం మత పెద్దగా.. నూతన ముఫ్తి గా ఖాతీబ్ ఏ ఈదెన్ గా ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నీ దేవరకొండ ఈద్గా కమిటీ ఎంపిక చేసింది. ఈ నెల 18 న స్థానిక మక్కా మస్జీద్ లో జరిగిన ఈద్గా కమిటీ సమావేశంలో ప్రజల అభిష్టం మేరకు ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి పేరును ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్ ప్రతిపాదించారు. దింతో కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం పలికారు. ప్రజల అభిష్టం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని వారు తెలిపారు స్వర్గస్తులైన దేవరకొండ ముఫ్తి హాజ్రత్ మహ్మద్ జావీద్ హుస్సేన్ ఖాస్మి రహ్మతుల్లా అలైహి యొక్క పూర్తి బాధ్యతలు, సేవలు ఇక నుండి ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నిర్వహిస్తారని పేర్కొన్నారు. రంజాన్, బక్రీద్ వేళా ఈద్గాలో జరిగే ప్రత్యేక ప్రార్ధనలకు నూతన ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి సారథ్యం వహిస్తారన్నారనీ తెలిపారు. అనంతరం ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నీ ఈద్గా కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్బంగా పలువురు పూలమాలతో శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రహత్ అలీ, గౌరవ అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, జావీద్ అలీ, జనరల్ సెక్రటరీ యండి ఇలియాస్ పటేల్, ఉపాధ్యక్షులు జాఫర్ ఖాన్, యండి షబ్బీర్, సెక్రటరీ ఇలియాస్ బాబా, జాయింట్ సెక్రటరీలు ఖైసర్, అఫ్రోజ్, సహాయ కార్యదర్శులు ముజీబ్, సయ్యద్ అజీజ్, సభ్యులు ఖుద్రతుల్లాహ్, సయ్యద్ దస్తగిర్, యండి సలీమ్, హమీద్, షకీల్, ఖాజ, షఫి, మంజూర్, అడ్వైజరీ కమిటీ సభ్యులు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల మిత్ర రాష్ట్ర అధ్యక్షులుగా తాళ్లపల్లి శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక




జయభేరి, సైదాపూర్ :

తెలంగాణ రాష్ట్రంలోని గోపాల మిత్ర రాష్ట్ర కమిటీ ఎన్నికలు శాంతినగర్ లోని వెట్స్ హోమ్ లో నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో కరీంనగర్ జిల్లా కు చెందిన తాళ్లపల్లి శ్రీనివాస్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గోపాల మిత్రుల సమస్యల పరిష్కారం కొరకు తన శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కమిటీలో ముఖ్య సలహాదారులుగా శ్రీరాములు, సత్యనారాయణ, మారబోయిన రవీందర్, చెరుకు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మహబూబ్నగర్ జిల్లాకు చెందిన సిహెచ్ రవి, కోశాధికారిగా వికారాబాద్ జిల్లాకు చెందిన యాదయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గోపాల మిత్రులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి చరిత్రలో దేవరకొండ బ్రాంచ్ సువర్ణ అధ్యాయం

- దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కు అవార్డుల పంట
- భారతదేశ ఎల్ఐసి లో ప్రీమియం పాలసీలో ఐదో ర్యాంక్
- 314 బ్రాంచీలతో సమ ఉజ్జిగా 19 వ స్థానం సాధించిన దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్
- ప్రతి కుటుంబంలో ఎల్ఐసి జీవిత బీమా తప్పనిసరి
- నూతన ఏజెంట్లకు దిశా నిర్దేశం ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరికి పాలసీ
- జీవితాన్ని భద్రపరచుకోవడానికి మొదటి పెట్టుబడి జీవిత బీమా
- చిన్న పెద్ద తేడా తారతమ్యం లేకుండా పెద్దగా నిలిచిన సంస్థ ఎల్ఐసి
- దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ ఏజెంట్లకు హృదయపూర్వక ధన్యవాదాలు
- ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సపావట్ రాము చౌహన్



జయభేరి, దేవరకొండ :

భారతదేశ ఎల్ఐసి చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలుపుకుంటూ ఎల్ఐసి అనే జీవిత చరిత్రలో తనకంటూ కొన్ని పేజీలు ఉండాలన్న సదుద్దేశంతో నిత్యం అంకుటిత శ్రమతో ప్రజలకు జీవిత బీమానే ప్రామాణికంగా ఉండాలన్న వారి లక్ష్యం కోసం పనిచేస్తూ వారి జీవిత ప్రయాణంలో దినదినాభివృద్ధి చెందుతూ తనకంటూ ప్రత్యేకమైన వ్యక్తులలో చెరగని ముద్ర వేసుకుంటూ ముందుకెళ్తున్న జీవిత బీమా దారుడు ఎల్ఐసి లో కిరీటం లేని మగమహారాజు ఎంత ఎదిగిన ఒదిగి ఉండే వివేకానందుడు రాజ్యాంగ స్ఫూర్తితో ఎల్ఐసిలో జీవిత బీమా పాలసీ ప్రతి కుటుంబ రాజ్యాంగంలో ఉండాలని ఉక్కు సంకల్పంతో ముందుకెళుతున్న మారుమూల తండాలో గిరిజన ముద్దుబిడ్డ దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సపావట్ రాము చౌహన్. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని ఎల్ఐసి "డార్జిలింగ్ డ్రీమ్స్" ఇన్నోవేషన్, ఇండివిజల్ బ్రాంచ్ మార్కెటింగ్ మేనేజర్ల సమావేశం డార్జిలింగ్ లో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్ వారు ఆయా ప్రాంతాలకు చెందిన మార్కెటింగ్ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్ఐసి లో భారతదేశంలోని 314 బ్రాంచులలో ఉత్తమ ప్రతిభ కలిగిన బ్రాంచ్ మేనేజర్లకు బ్రాంచ్ లకు అవార్డులతో పాటు సన్మాన ఉత్సవం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ వ్యాపారంలో భారతదేశంలోని 314 ఎల్ఐసి బ్రాంచ్ లకు దీటుగా వివిధ రకాల పాలసీలో అగ్రగామిగా నిలిచి భారత దేశ ఎల్ఐసి చరిత్రలో 19 వ ర్యాంకును , ప్రీమియం పాలసీలో 5వ ర్యాంకును ఎల్ఐసి వివిధ రకాల పాలసీలో 4వ ర్యాంకును సాధించడంలో కీలక పాత్ర పోషించిన దేవరకొండ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహన్ ను జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ అవార్డు ను అందిస్తూ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

### భవిష్యత్తుకు భరోసా కలిగించడమే ఎల్ఐసి ముఖ్య ఉద్దేశం

దశాబ్దాలుగా మనతో ఉన్న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బీమా సంస్థ ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యతలకు ఎప్పటికప్పుడు నమ్మకమైన ఆర్థిక పథకంతో ప్రతి కుటుంబ సభ్యుల భవిష్యత్తుకు భరోసా కలిగించడమే ముఖ్య ఉద్దేశం గా ఎల్ఐసి పనిచేస్తుందని ఎల్ఐసి ఎంతోమంది ప్రేమాభిమానాలు పొంది గొప్ప చరిత్రకు నిలువుటద్దంలో ఉంటూ సరికొత్త ఒరవడిని ప్రస్తుత యువతరానికి ఆదర్శంగా ఉంటూ మారుతున్న జీవన పరిస్థితులలో కూడా జీవిత బీమా యొక్క అవసరం చాలా ఎక్కువగానే ఉంటుంది అని ఎప్పటికప్పుడు రుజువు చేస్తూ ప్రతి మానవ జీవితంలో ప్రతి దశలో కూడా జీవిత బీమా అవసరం ఎంత చక్కగా ఉపయోగపడుతుందో తెలుపుతూ యుక్త వయసులో ఉన్న కెరీర్ అప్పుడే ప్రారంభించిన పదవి విరమణకు దగ్గర్లో ఉన్న ఇలా ఏ దశలో నైనా సరే జీవితాన్ని భద్రపరచుకోవడానికి మనం పెట్టాల్సిన మొదటి పెట్టుబడి జీవిత బీమా ఎల్ఐసి నేని అనే విధంగా చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరిలో వారిలో ఒక కుటుంబ పెద్దగా నిలిచిన సంస్థ ఎల్ఐసి కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అని ఎల్ఐసి సీనియర్ ఫ్యాన్స్ మేనేజర్ రాము చౌహన్ పేర్కొన్నారు.

### దేవరకొండ ఏజెంట్లు తమ కార్యదక్షతతో నూతన అధ్యాయం

దేవరకొండ బ్రాంచ్ ను భారతదేశంలోని 314 బ్రాంచీలలో దేశవ్యాప్తంగా 4వ ర్యాంకు ప్రీమియం పాలసీలో 5వ ర్యాంకు సాధించడమే కాకుండా వివిధ రకాల పాలసీల రూపంలో కూడా 19 నెంబర్ గా అవార్డు తీసుకోవడం గర్వకారణంగా ఉందని దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహన్ అన్నారు. తమ ఏజెంట్లు తమ కార్యదక్షతతో ఒక నూతన ప్రమాణాన్ని నెలకొల్పారని ప్రశంసించారు. ఇది తమ ఏజెంట్ల అలుపెరగని కృషికి అంకిత భావానికి నిలువెత్తు నిదర్శనం అని కొనియాడారు. ఎల్ఐసి తన వినియోగదారులకు వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలని తమ ప్రధాన లక్ష్యానికి కట్టుబడి ఉండే విధంగా ప్రతి ఒక్క ఏజెంట్ కలిసికట్టుగా పనిచేస్తూ దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ ను ఎవరెస్ట్ అంచుల వరకు తీసుకెళ్లారని ఆయన ఈ సందర్భంగా పూనారుద్ఘాటించారు.

### దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కు కొత్తతరం ఆవశ్యకత అవసరం

దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్లో రానున్న రోజులలో పట్టణాలకు గ్రామాలకు పరిసర తండాలకు పరిమితమవుతున్న పాలసీలు మరింత ముందడుగు దిశగా ప్రతి కుటుంబానికి కుటుంబంలో ప్రతి ఒక్కరికి ఎల్ఐసి పాలసీ తప్పనిసరిగా ఉండాలన్న దిశా నిర్దేశంతో వారి జీవితానికి అండగా వారి కుటుంబానికి నిండుగా ఎల్ఐసి ఎప్పుడు ముందుండాలన్న సదుద్దేశంతో భారతదేశ చరిత్రలో దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కు లిఖితపూర్వకమైన ఒక ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించబోతున్నామన్న నానుడితో ముందుకెళ్తామని తమ ఏజెంట్లు ఈ లక్ష్యం దిశగా ముందుకెళ్లాలని తమ లక్ష్యాన్ని ఏనాడూ మర్చిపోకుండా తక్కువ ప్రీమియంతో ఎక్కువమంది ప్రజలకు ఇన్సూరెన్స్ కవరేజ్ని అందించే బాధ్యతగా ముందుకెళ్తామని వారు తెలిపారు. ఎంతో అనుభవం పాలసీదారులకు ప్రతి ఫలమాత్మక ఫలితాలను ఇవ్వడంలో ఎల్ఐసి సంస్థ ముందంజలో ఉంటుందని ఇటువంటి సంస్థలు కొత్తతరం ఆవశ్యకత ఎంతైనా ఉందని రానున్న రోజులలో నూతన పరమైన ఏజెంట్లను యువతతో భర్తీ చేయాల్సిన అవసరం ఉందని అని ఆయన తెలిపారు.



## కంటోన్మెంట్ బోర్డు విలీన డిమాండ్తో కార్ఖానాలో రిలే నిరహార దీక్ష

జయభేరి, హైదరాబాద్ :

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం చేయకుండా, 2020 సంవత్సరం నుంచి ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ వ్యవస్థ ద్వారా కంటోన్మెంట్ ప్రజలపై పెత్తనం చలాయిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆరోపించారు. కంటోన్మెంట్ ప్రజల హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా, కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్లో విలీనం చేయాలనే డిమాండ్తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ కార్ఖానాలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై సంఘీభావం తెలిపారు. కంటోన్మెంట్ ప్రజలకు ప్రజాస్వామ్య హక్కులు కల్పించాలంటూ కేంద్ర ప్రభుత్వంపై వారు తీవ్రంగా డిమాండ్ చేశారు.

## పరీక్షల్లో ఫెయిల్..

- హాస్టల్ పైనుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

జయభేరి, హైదరాబాద్ :

అంబర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పరీక్షల్లో ఫెయిల్ అయిన మనస్తాపంతో ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. నిజామాబాద్ నల్లూరుకు చెందిన 18 ఏళ్ల యువతి స్థానిక ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. తాజాగా వెలువడిన పరీక్షల ఫలితాల్లో ఐదు సబ్జెక్టులకు గాను నాలుగింట్లో ఫెయిల్ అవ్వడంతో, ఈ ఘటనకు పాల్పడింది. హాస్టల్ భవనం పైనుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది.

## వాసవి మాతకు వాసవి ఇరుముడి అప్పజెప్పుట

జయభేరి, దేవరకొండ :



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం కమిటీ, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో వాసవి మాతకు వాసవి ఇరుముడి అప్పచెప్పుట నల్లగొండ వాసవి మాల ధరించిన వాసవీ మాతలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయమునకు వాసవి మాల ఇరుముడి విప్పడానికి దేవరకొండకు విచ్చేసిన సందర్భంగా దేవరకొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. వారిని కోదండ రామాలయం నుండి భజన భాజ బజంత్రీలతో కోలాటాలతో వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయమునకు ఊరేగింపుగా తీసుకొని వచ్చి వాసవి మాత విరిముడి పూజలు నిర్వహించి వాసవి మాతకు అప్ప చెప్పడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో నల్గొండ నుండి విచ్చేసిన మహిళలకు ప్రతి ఒక్కరికి చీర సారే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పందిరి జ్యోతి, కార్యదర్శి బెజవాడ మల్లేశ్వరి, కోశాధికారి ఆలంపల్లి శిరీష, వాసవి క్లబ్ అధ్యక్షులు ఆతుకూరి ఆంజనేయులు, కార్యదర్శి బెల్దే రవీందర్, కోశాధికారి పందిరి వెంకన్న, జోన్ చైర్మన్ కొత్త సావిత్రి సుబ్బారావు డిస్ట్రిక్ట్ జోన్ ట్రెజరర్ ఆలంపల్లి పద్మ, వాసవి వనిత క్లబ్ సభ్యులు కుంచకూరి సంధ్య, కర్నాటి శాంత కుమారి, మంచికంటి పద్మ, కుంచకూరి శిరీష, చీదెళ్ల శ్రీదేవి ,సముద్రాల రేణుక, బండారు శోభ, వీరమల్ల భాగ్యలక్ష్మి, షీలా చంద్రకళ, ఉప్పల శ్రీలత, సాధు వనిత, ఆలంపల్లి దీపిక, సముద్రాల సత్య శ్రీవాణి, ఆర్యవైశ్య సంఘం సభ్యులు వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆపన్న హస్తంగా CMRF - LOC

జయభేరి, చింతపల్లి :



చింతపల్లి మండలం, తీదేడు(వెంకటంపేట) గ్రామానికి చెందిన అమనూరి మహేష్ అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు.అతని ఆరోగ్య పరిస్థితి గమనించిన తీదేడు మాజీ సర్పంచ్ లు కాయితి జితేందర్ రెడ్డి,దాసరి శ్రీనివాస్ యాదవ్ వెంటనే దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ కి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ వైద్యానికి అయ్యే ఖర్చు 250,000 రూపాయలు.రెండు లక్షల యాభై వేల రూపాయల CMRF LOC ద్వారా మంజూరు చేయడం జరిగింది. చింతపల్లి మండలం, తీదేడు గ్రామానికి చెందిన అమనూరి మహేష్ అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు..అతని ఆరోగ్య పరిస్థితి గమనించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ వైద్యానికి అయ్యే ఖర్చు 250,000 రూపాయలు, రెండు లక్షల యాభై వేల రూపాయల CMRFLOC ని అందజేశారు. దేవరకొండ అభివృద్ధి ప్రదాత దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ సూచన మేరకు తీదేడు మాజీ సర్పంచ్ లు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్ మంజూరు ఐన 250,000 రూపాయల CMRFLOC చెక్కును అనారోగ్యంతో బాధపడుతున్న అమనూరి మహేష్ కుమారుడు అమనూరి మల్లికార్జున్ కు LOC చెక్కును అందజేశారు.



# అమ్మబాబోయ్..! బీభత్సం..!!

మాస్ మహారాజ రవితేజ హీరోగా భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. సంక్రాంతి కానుకంగా పేక్షకుల ముందుకు వచ్చింది ఈ మూవీ. తిరుమల కిషోర్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. ఫ్యామిలీ ఆడియన్స్ ను ఆకట్టుకునే కథతో తెరకెక్కిన ఈ సినిమా మంచి టాక్ సొంతం చేసుకుంది. భారీ హిట్ అందుకోకపోయినా ఓమాదిరి హిట్ సొంతంక్ చేసుకుంది తిరుమల కిషోర్ దర్శకత్వం సినిమా.. ఈ పండగకు నాలుగు సినిమాలతో పోటీ పడింది ఈ సినిమా. అయినప్పటికీ మంచి టాక్ సొంతం చేసుకుంది. ఇక ఈ సినిమాలో రవితేజకు జోడిగా క్రేజీ బ్యూటీస్ డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ హీరోయిన్స్ గా నటించారు. జనవరి 13న విడుదలైన ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మించారు. ఇక ఈ సినిమాలో సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి ముఖ్యంగా కార్తీకదీపం సాంగ్ ను రీమిక్స్ చేశారు సినిమాలో.. డీజే వర్షన్ లో ఈ సాంగ్ ను సినిమాలో వాడుకున్నారు. ఈ సాంగ్ లో రవితేజ డాన్స్ తో అదరగొట్టారు. రవితేజతో పాటు ఆషిక కూడా స్టెప్పులతో కుమ్మేసింది. వీరితో పాటు ప్రేక్షకులను మరో బ్యూటీ కూడా ఆకర్షించింది. రవితేజ వెనక డాన్స్ చేస్తున్న ఓ చిన్నది తన అందంతో కుర్రాళ్ళ దృష్టిని ఆకర్షించింది. ఆమె డాన్స్ కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆమె అందానికి కుర్రాళ్ల పడిపోయారు. పై ఫొటోలో కనిపిస్తున్న భామ ఎవరో తెలుసా.? ఆమె పేరు ఎడిన్ రోజ్. పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో కనిపించి మెప్పించింది. గతంలో రవితేజ నటించిన రావణాసుర సినిమాలోనూ కనిపించింది. అలాగే ఎల్ఐకే అనే సినిమాలోనూ నటించింది. వీటితో పాటు హిందీ బిగ్ బాస్ సీజన్ 18లోనూ పాల్గొంది. ఇక ఇప్పుడు భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది. ఈ బ్యూటీ ఐడీ కోసం నెటిజన్స్ తెగ వెతికేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ తన గ్లామర్ తో కవ్విస్తుంది. ఈ బ్యూటీ క్రేజీ ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి.

# క్రియేటివ్ జీనియస్‌తో కొత్త సినిమా



ఈ ఏడాది 'ఫౌజీ'తో మరోసారి ప్రేక్షకుల్ని పలకరించబోతున్నారు ప్రభాస్. ఇక వచ్చే ఏడాది స్పిరిట్, కల్కి 2 ఉండే అవకాశం ఉంది. 'సలార్‌శౌర్యాంగ పర్వం' కూడా రేసులో ఉంది. ఇంత భారీ లిస్ట్ ఈ తరం హీరోల్లో ఎవరికీ లేదని నిర్మొహమాటంగా చెప్పొచ్చు. తాజా సమాచారం ప్రకారం ఈ లిస్ట్‌లో మరో సినిమా కూడా చేరే అవకాశం గట్టిగా కనిపిస్తున్నది. సుకుమార్ దర్శకత్వంలో ప్రభాస్ ఓ సినిమా చేయబోతున్నారట. ఈ సినిమాకు సంబంధించిన కథా చర్చలు కూడా ఇప్పటికే మొదలయ్యాయని తెలిసింది. ప్రస్తుతం రామ్‌చరణ్ సినిమా స్క్రిప్ట్ వర్క్ పనుల్లో సుకుమార్ బిజీగా ఉన్నారు. ఈ సినిమా తర్వాత సుకుమార్ చేసే సినిమా ప్రభాస్‌దే అవుతుందని తెలింది. అందుకే ఓ వైపు ఈ సినిమా కథను సిద్ధం చేసే పనిలో సుకుమార్ టీమ్ నిమగ్నమైందని వినికిడి. ఒకవేళ ఇదే నిజమైతే 2028 ద్వితీయార్థంలో ఈ సినిమా మొదలవ్వొచ్చు. దిల్‌రాజు ఈ సినిమాను నిర్మిస్తారని తెలుస్తున్నది.



# వరుస విజయాలతో జోరు..

ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సంయుక్తకు ప్రేమ గురించి ఒక ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. "మీరు ప్రేమను నమ్ముతారా?" అని అడగ్గా, ఏ మాత్రం తడబడకుండా "అవును" అని సమాధానం ఇచ్చింది. ఆ తర్వాత "మీ జీవితంలో మీరు అత్యంత ఎక్కువగా ప్రేమించిన వ్యక్తి ఎవరు?" అని ప్రశ్నించగా, ఆమె తన తాతయ్య గురించి చెప్పుకొచ్చింది. తన జీవితంలో తాతయ్యకు చాలా ప్రత్యేక స్థానం ఉందని సంయుక్త ఎమోషనల్ అయ్యింది. తల్లిదండ్రుల కంటే కూడా తాతయ్యనే ఎక్కువగా ప్రేమించానని ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చిన్నప్పటి నుండి ఆయన సంరక్షణలో పెరగడం లేదా ఆయనతో ఉన్న అనుబంధం కారణంగానే సంయుక్త ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఈ మాటలు విన్న నెటిజన్లు ఆమెలోని సున్నితమైన మనస్తత్వాన్ని అభినందిస్తున్నారు. సినిమా విజయాలతో పాటు వ్యక్తిగత విషయాలతోనూ సంయుక్త వార్తల్లో నిలుస్తోంది. 'నారీ నారీ నడుమ మురారి' విజయంతో మళ్ళీ ఫామ్ లోకి వచ్చిన ఈ హీరోయిన్ కి భవిష్యత్తులో టాలీవుడ్ లో ఎలాంటి భారీ అవకాశాలు వస్తాయో వేచి చూడాలి.




# పెద్దితో ఆట పాట ?

ప్రత్యేక గీతాల్లో అగ్ర కథానాయికలు భాగం కావడం ఇప్పుడు పరిపాటిగా మారింది. దాదాపు అన్ని భాషా చిత్రాల్లో ఇదే ట్రెండ్ కనిపిస్తున్నది. కేవలం మూడునాలుగు రోజుల కాల్షీట్‌కే భారీ రెమ్యునరేషన్స్ పొందే వీలుండటం, యువతలో ఆ తరహా పాటలకు ఉన్న క్రేజ్ దృష్ట్యా అగ్ర తారలు ఐటెంసాంగ్స్‌కు సై అంటున్నారు. తాజాగా ఈ వరుసలో మరాఠీ సుందరి మృణాల్ ఠాకూర్ చేరిందని తెలిసింది. తాజా సమాచారం ప్రకారం రామ్‌చరణ్ 'పెద్ది' చిత్రంలో మృణాల్ ఠాకూర్ ప్రత్యేక గీతంలో నర్తించనుందనే టాక్ వినిపిస్తున్నది. ఇప్పటికే మేకర్స్ ఆమెతో సంప్రదింపులు జరిపారని, పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ప్రెస్టీజియస్ మూవీ కావడంతో ఈ సొగసరి ఐటెంసాంగ్‌కు వెంటనే ఓకే చెప్పిందని ఫిల్మ్‌నగర్ టాక్. భారీ హంగులతో ఈ పాటను తెరకెక్కిస్తారని తెలిసింది. ఈ పాట కోసం సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్ ఇప్పటికే హుషారైన బీట్‌తో ట్యూన్ సిద్ధం చేశారని అంటున్నారు. 'సీతారామం' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం హిందీ, తెలుగు భాషల్లో బిజీగా ఉంది. తెలుగులో అల్లు అర్జున్‌అట్లీ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌లో ఈ భామ ప్రత్యేక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే.

# దళపతి విజయ్ సినిమాకు మరో షాక్!

## 'జన నాయకుడు' నిర్మాతలకు ఓటీటీ సంస్థ హెచ్చరిక



జన నాయగన్ (తెలుగులో జన నాయకుడు) ఇబ్బందులు ఇప్పట్లో తీరేలా లేవు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల కావాల్సి ఉంది. అయితే, సెన్సార్ సమస్యల కారణంగా ఈ మూవీ అనూహ్యంగా వాయిదా పడింది. ఇప్పటికీ ఈ మూవీ నిర్మాతలు కోర్టు చుట్టూనే తిరుగుతున్నారు. దీంతో జన నాయగన్ సినిమా విడుదలయితే చాలు అనే స్థితిలో అభిమానులు ఉన్నారు. ఇప్పుడు OTT ప్లాట్‌ఫామ్ నుంచి ఈ సినిమా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని చెబుతున్నారు. దీంతో చిత్ర బృందం ఆందోళనలు మరింత పెరిగాయి.

'జన నాయగన్' దళపతి విజయ్ కెరీర్‌లో చివరి సినిమా. దీని తర్వాత ఆయన పూర్తిగా రాజకీయాలకే పరిమిత కానున్నారు. ఇందుకోసం ఇప్పటికే రాజకీయ పార్టీ ప్రారంభించి ఎన్నికల ర్యాలీలు నిర్వహిస్తున్నారు విజయ్.

ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో 'జన నాయగన్' సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను రూ.120కోట్లకు సొంతం చేసుకుంది. ఈ సినిమా అసలు విడుదల తేదీ జనవరి 9. దీని ప్రకారం, అమెజాన్ OTT విడుదల తేదీని నిర్ణయించింది. అయితే, ఈ సినిమా ఇంకా థియేటర్లలో విడుదల కాలేదు. దీని కారణంగా, OTT కంపెనీ నుంచి నిర్మాతలపై ఒత్తిడి పెరుగుతుందని సమాచారం. ఒప్పంద నిబంధనల ఉల్లంఘన కింద నిర్మాతల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడమా?, లేదా అగ్రిమెంట్ మొత్తాన్ని తగ్గించుకోవడమా ?అన్న ప్లాన్ లో అమెజాన్ ప్రైమ్ ఓటీటీ సంస్థ ఉన్నట్లు సమాచారం.

జన నాయగన్ చిత్రానికి సెన్సార్ సర్టిఫికెట్ మంజూరు చేయకపోవడంపై ఆ బృందం కోర్టును ఆశ్రయించింది. అక్కడ కూడా ఆ బృందం ఎదురుదెబ్బలు ఎదుర్కొంటోంది. మరోవైపు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తేదీలు త్వరలో ఖరారుకానున్నాయి. దీంతో ఈ చిత్రం విడుదలకు మరిన్ని ఆటంకాలు ఎదురవుతాయి. దీంతో నిర్మాతలను మరింత ఆందోళనకు గురవుతున్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**